రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# జిల్లా యంత్రాంగం ఒక కుటుంబం లాంటిది అందరు కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలి

- ఇంకా పై ప్రతి సంవత్సరం ప్రతి శాఖ నుండి జిల్లా అధికారుల తో పాటుగా సిబ్బందితో కలసి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది
- జిల్లా అధికారులకు వారి కుటుంబ సభ్యులకు ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12 : జిల్లా యంత్రాంగం అంత ఒక కుటుంబం లాంటిదని అందరం కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్ తో కలసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగమంతా ఒక కుటుంబం లాంటిదని అందరం కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకోవలసిన అవసరం ఉందన్నారు. మనం ఎక్కడ ఉన్నను మన సంస్కృతి సాంప్రదాయాలు మన కట్టుబాట్లును మరవకుండా రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సోమవారం అనుకోకుండా సంక్రాంతి సంబరాలు సందర్భంగా అన్ని శాఖల మహిళ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇక పై ప్రతి సంవత్సరం ముందుగానే పని దినాలలో జరువుకోవడం జరుగుతుంది. అందులో ప్రతి శాఖ నుండి జిల్లా అధికారులు వారి సిబ్బంది అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముగ్గుల పోటీల శాఖల మధ్య నిర్వహించడం వలన ఆ శాఖల మధ్య సమన్వయం ఏర్పడుతుందని తెలిపారు. మహిళల ఉద్యోగులతో పాటుగా మగవాళ్ళు కూడా ముగ్గులు పోటీలలో—ల్గొనాలన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహణకు జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి ఇద్దరు నోడల్ ఆఫీసుర్లు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణమంతా పల్లె వాతావరణంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల వేయడం జరిగిందని,సంక్రాంతి పండుగ సంప్రదాయానికి ప్రతీకగా మొగ్గల వేశారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పండుగ సంస్కృతి, ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే సందేశం ప్రజలకు చేరిందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు జిల్లా కలెక్టర్, జె సి,డి ఆర్ ఓ,బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రెవిన్యూ శాఖకు చెందిన జిల్లా కలెక్టరేట్ జానికి.(వి ఆర్ ఓ). రెండవ బహుమతి వైద్య ఆరోగ్య శాఖ కు చెందిన యన్.కృష్ణ దేవి,ఏ.ఇంద్రిరా దేవి ఆశ వర్కర్లు. మూడవ బహుమతి జిల్లా పౌర సరఫరాల శాఖ కు చెందిన నాగవల్లి.వి.లక్ష్మి.4 వ బహుమతి జిల్లా పంచాయతీ శాఖకు చెందిన ఏ.మంగా దేవి,ఏ.రేణుక. 5వ బహుమతి జిల్లా ల్యాండ్, సర్వ శాఖ,కె. భరణి ప్రభ. 6.వ బహుమతి మెప్మా (ఎస్ హెచ్ జి మహిళ) శ్రీ లక్ష్మి, వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, ఏ ఓ.మల్లి ఖార్జున రావు, సివిల్ సప్లై డిఎం శ్రీలక్ష్మి జిల్లా కలెక్టరేట్ సిబ్బంది వివిధ శాఖల మహిళ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# దోమ కాటుతో ఏ ఒక్కరికి జ్వరం రాకూడదు

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12:**
దోమకాటతో ఏ ఒక్కరికి జ్వరం రాకూడదన్నదే తమ లక్ష్యమని బాపట్ల జిల్లా మలేరియా అధికారి వి. నాగార్జున రావు చెప్పారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డీఎంహెచ్వో ఆదేశాల మేరకు వెదుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రభుత్వ బదిరుల హాస్టల్ లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మలాథీయన్ లోకల్ స్ప్రింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నామని దోమ కాటు వల్ల ఏ ఒక్కరికి కూడా జ్వరం రాకూడదని తమ ధ్యేయమని అన్నారు. జిల్లాలో అన్ని రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్స్ వెల్ఫేర్ హాస్టల్లో జరుగుతున్నటువంటి ఇండోర్ రేసిడ్యూలు స్ప్రే ద్వారా మలేరియా, డెంగ్యూ, బోధకాలు తదితర వ్యాధులు కలగజేసే దోమలు పూర్తిగా చనిపోతాయని, కీటక జనిత వ్యాధులను నిర్మూలన అనుకున్న లక్ష్యంగా చేరువ అవటంలో ఈ కార్యక్రమం చాలా ముఖ్యమని అన్నారు. ప్రజలు కూడా పరిసరాలలో అనవసరపు నీటి నిలవలు, మురుగునీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా మురుగునీరు నిలవ ఉన్న దోమల పెరుగుదల ప్రదేశాలు ఉన్న సంబంధిత పరిసరాలను ఆరోగ్య శాఖ కార్యకర్తలకు తెలియజేయాలని, వారు పంచాయతీ సిబ్బంది సహకారంతో మురుగనీటిని



తొలగించి దోమలను నిర్మూలించే కార్యక్రమాన్ని చేపడతారని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి షకీల్, హెచ్ ఓ దిడ్ల ప్రసాదు, సూపర్వైజర్ రవిశంకర్, హెల్త్ అసిస్టెంట్ చంద్రమోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా పవమాన హోమం



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12:
ఘనంగా పవమాన హోమంశ్రీ భావపురి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో, భావపురి బ్రాహ్మణ సదన్ నందు భవన అభివృద్ధి కోసం పవమాన హోమము ఘనంగా నిర్వహించారు. పవమాన హోమమునకు ముందుగా మండపారాధన కార్యక్రమం శ్రీ శంకరవిద్యాలయం వేద పాఠశాల స్మార్తం గురువు ఇంద్రగంటి పవన కుమార శర్మ ఆధ్వర్యంలో, వారి శిష్య బృందముతో శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**పవమాన హోమం విశిష్టత:**పవమాన హోమము వేదోక్తమైన పవిత్రీకరణ కర్మగా ప్రసిద్ధి. ఈ హోమం నిర్వహణ ద్వారా దుష్టశక్తుల నివారణ,వాతావరణ శుద్ధి, మనోశుద్ధి కలుగుతాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా నూతన భవనాలు, దేవాలయాలు, సభా భవనాలలో శుభప్రారంభం నిమిత్తం ఈ హోమం నిర్వహించడం శ్రేయస్కరమని ఆగమశాస్త్రాలు వివరిస్తున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీ భావపురి బ్రాహ్మణ సమాఖ్య కమిటీ సభ్యులు పాల్గొని, హోమాదిక కర్మలను దర్శించి ఆశీస్సులు స్వీకరించారు. సమాఖ్య అభివృద్ధి, సదనమందు ప్రతీ నెల యందు చేసే విశేష కార్యక్రమాలలో భాగంగా ఈ మాసం పవమాన హోమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# చీలురోడ్డు కూడలిని చివుకుల శేషశాస్త్రి సర్కిల్ గానే కొనసాగించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 12:
పట్టణంలో చీలురోడ్డు కూడలిని కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి సర్కిల్ గానే కొనసాగించాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చీలురోడ్డు సెంటర్లో చివుకుల శేషశాస్త్రి స్తూపం వద్ద సిపిఎం సిపిఐ , సిపిఐ ఎంఎల్ నాయకులు మాట్లాడారు. చీల్ రోడ్డు సెంటర్ ను చివుకుల శేషశాస్త్రి సర్కిల్ గా 2016 లోనే ఆనాటి కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. కౌన్సిల్ తీర్మానం ప్రకారం శేషశాస్త్రి స్తూపం ఉన్న సెంటర్ ను చివుకుల శేష శాస్త్రి సర్కిల్ గా కౌన్సిల్లో నమోదై ఉంది. తాజాగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఈ సెంటర్ కు పేరం గరుడాచలం నాయుడు పేరు పెట్టాలని ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. పూర్వపరాలు తెలుసుకోకుండా ప్రభుత్వాలు మారినప్పుడల్లా అధికారంలో ఉన్న నాయకులు వారి ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు చేయడం సహేతుకం కాదన్నారు. నరేంద్ర వర్మ ప్రకటించిన అంశాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్షాలు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మేకల ప్రసాద్, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ,సిపిఎం బాపట్ల పట్టణ నాయకులు కె.శరత్, మణిరత్నం పాల్గొన్నారు.


# అక్షరాంధ్ర కార్యక్రమం జయప్రదంగా నిర్వహించాలి

**విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ పి. రంజిత్ బాషా**



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12:**
అక్షరాంధ్ర కార్యక్రమం జయప్రదంగా నిర్వహించాలని విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ పి రంజిత్ బాషా తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. అక్షరాస్యత పెంచడం, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత సాధించడమే ముఖ్య లక్ష్యం అని కోన శశిధర్, రంజిత్ బాషా చెప్పారు. భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్షరాస్యత 36వ స్థానంలో ఉందన్నారు. ఆంధ్రాలో 72.6 శాతం అక్షరాస్యత ఉన్నట్లు వివరించారు. వయోజన విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వయోజనులలో అక్షరాస్యత పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో 25 లక్షల మందిని అక్షరాస్యులుగా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మొదటి విడతలో మార్చి నెలాఖరు నాటికి 100 గంటలు అక్షరాభ్యాసం జరగాలన్నారు. సులువైన పద్ధతిలో వయోజనులకు విద్య నేర్పించాలన్నారు. జిల్లాలో పూర్తి స్థాయిలో పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనన్నారు. ఇందుకొరకు అక్షరాంధ్ర అప్లికేషన్ ఎడ్యుకేషనల్ యాప్ ను ప్రవేశపెట్టామన్నారు. మొదటి విడతలో నూరు శాతం లక్ష్యాలు సాధించిన కలెక్టర్లకు సన్మానం, అవార్డులు అందజేస్తామన్నారు. బాపట్ల జిల్లాలో 85,558 మందికి అక్షరాభ్యాసం చేయాలని లక్ష్యంతో 8,556 కేంద్రాలు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసు మధుసూదన్ రావు, మెప్మా పిడి ఆనంద్ సత్యపాల్, సెర్ప్ డిపిఎం యు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రాణంలో వున్న యువతను జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12:
భారతదేశ కీర్తి ప్రతిష్టలను సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియచేసి దేశ ఔన్నత్యాన్ని విశ్వ వ్యాప్తంచేసి, నిద్రాణంలో వున్న యువతను జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు బ్రహ్మాండం బాలనారాయణ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో స్థానిక విజయలక్ష్మీపురం రామకృష్ణ సేవా సమితి ఆవరణలో ఉన్న వివేకానందుని విగ్రహానికి సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. యువతకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిని ఇప్పటి తరం మార్గదర్శకంగా తీసుకోవాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కోట్రా రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, మండల అధ్యక్షులు పెరి రెడ్డి, ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ గుండ్రెడ్డి శ్రీహరి, బాబూ నాగేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ మువ్వల శ్రీనివాసులు, భావనారాయణ, కామరాజుగడ్డ శ్రీనివాస్, నరాలశెట్టి శ్రీనివాస్, శివాజీ, సేవాసమితి నిర్వాహకులు అమీరపు నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో అధికారులు పరిష్కరించాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12:
పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో అధికారులు పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. పి జి ఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను జిల్లా సంయుక్త కలెక్టర్ కు వినతి పత్రాల ద్వారా విన్నవించారు. 151 అర్జీలు పిజిఆర్ఎస్ లో నమోదు అయ్యాయి. మాకు న్యాయం చేయండి అంటూ అర్జీదారులు అధికారులను కోరారు. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆమె పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని తక్షణమే సంబంధిత అధికారులకు పురమాయించారు. ప్రజల సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజల నుంచి ఆర్జీల స్వీకరణ



జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం ఇదే క్రమాన్ని పాటించాలని సూచించారు. నమోదైన అర్జీలను పరిశీలించిన, తదుపరి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గత వారంలో మండల, డివిజన్, జిల్లా స్థాయిలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 566 అర్జీలు నమోదు అయ్యాయన్నారు. ప్రజాప్రతినిధుల వద్దను పి జి ఆర్ ఎస్ జరుగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజభవన్ లో నిర్వహించే కార్యక్రమంలో సామాజిక సేవ పాల్గొనే వారికి అవార్డుల ప్రదానం జరుగుతుందని జిల్లా సంయుక్త కనెక్ట్ చెప్పారు. సమాజంలో మంచి సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, వివిధ సంస్థలు, సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి, అవార్డు కు ప్రతిపాదించాలని సూచించారు. తక్షణమే పేర్లు పంపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప కలెక్టర్ లవన్న, డిపిఓ ప్రభాకర్ రావు, గుంటూరు జెడ్పి డిప్యూటీ సిఈఓ కృష్ణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ యువతకు దిశా నిర్దేశం చేసిన యుగపురుషుడు స్వామి వివేకానంద



రాయల్ జర్నలిజం (చీరాల) జనవరి 12: భారతీయ యువతకు దిశా నిర్దేశం చేసిన యుగపురుషుడు స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించాలని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 1985 నుండి సంవత్సరం దేశమంతట ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు దేవరకొండ. సరోజిని తెలియజేశారు. ముందుగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి. వెంకట సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, స్టూడెంట్స్ పూలమాలలతో, పూలతో అంజలి ఘటిస్తూ ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యు. వేణుగోపాల్ మాట్లాడుతూ, 1893 చికాగో సర్వమత మహాసభలో హిందూమతం భారతీయ జీవన విధానం అని, వేదాలు ఉపనిషత్తుల ప్రాధాన్యత వివరించి, భారతదేశ ఔన్నత్యాన్ని గురించి ప్రపంచ దేశాలకు తెలియజేసిన మొదటి వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన భారతీయ యువత గురించి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని, యువత ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం కలిగి ఉండాలని, లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించకూడదని, ప్రయత్నం చేసి ఓడిపో, కానీ ప్రయత్నించడంలో మాత్రం ఓడిపోకు, కెరటం నీకు ఆదర్శం కావాలి, ఎందుకంటే పడినందుకు కాదు, పడి కూడా లేచినందుకు అంటూ భారతీయ యువతకు అనేక స్ఫూర్తిదాయకమైనటువంటి సందేశాలు ఇచ్చారని అన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భారతీయ ప్రముఖ శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్, భారతీయ పరిశ్రమ పితామహుడు జమ్ షెడ్జి టాటా లాంటి మహోన్నత వ్యక్తులు, ఇంకా ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఆయన బోధనల ద్వారా స్ఫూర్తి పొందారాని అన్నారు. విద్యార్థులు కూడా ఆయన గురించి సమగ్రంగా తెలుసుకొని, ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మొత్తం 70 మంది విద్యార్థులు పాల్గొనగా, మంచి ప్రతిభ కనబరిచిన చెంచు. దీక్షిత, పొన్నూరి. మధుమిత ప్రథమ, ద్వితీయ స్థానాలు, గుంటూరు. శశాంక్ మరియు దామర్ల. జస్వంత్ లు తృతీయ స్థానాలు సాధించారు. వీరికి సంక్రాంతి సెలవుల అనంతరం, పాఠశాల పునః ప్రారంభం రోజున పట్టభద్రులసంఘం తరపున అధ్యక్షులు ప్రత్తి. వెంకట సుబ్బారావు బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నున్న. శివప్రసాద్, కరణం. మురళి, అవ్వారు. సుజాత, పెండెం. పోతురాజు, కె. ప్రసన్న, బి. నీలిమ, జె. శ్రావణి, ఎం. బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు బంగారం పేరిట పోలీసుల వేషంలో మోసం చేసిన ముఠా

- ఏడుగురు నిందితులు అరెస్ట్, రూ.4 లక్షలు స్వాధీనం
- చాకచక్యంగా కేసును ఛేదించిన వెదుళ్ళపల్లి పోలీసులు
- వెదుళ్ళపల్లి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12:
మండలంలోని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో, స్టువర్టుపురం రెండో గ్యాంగ్కు చెందిన అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా తక్కువ ధరకు బంగారం అమ్ముతామని నమ్మించి, పోలీసుల వేషధారణలో వచ్చి బాధితురాలిని మోసం చేశారు. ఈ ఘటనలో వెదుళ్ళపల్లి ఎస్ఐ పి. భాగ్యరాజ్ తమ సిబ్బందితో కలిసి చీరాల మండలం తోటవారిపాలెం పోలేరమ్మ గుడి రోడ్డులో నిందితులను అరెస్టు చేశారు. సోమవారం వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు కేసు వివరాలను వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట మండలం, పందూరు గ్రామానికి చెందిన మోగిలిశెట్టి శ్రీదేవి అలియాస్ దేవి అనే మహిళను, స్టువర్టుపురం రెండో గ్యాంగ్కు చెందిన లక్ష్మి అలియాస్ పీరిగ కళ్యాణి, తన బావ అంగడి చంద్రబాబు, అక్క ప్రసన్న కుమారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకోలేకపోతున్నారని, ఆ బంగారాన్ని విడిపించుకొని లాభం పొందవచ్చని గత మూడు నెలలుగా మోసపూరిత మాయా మాటలతో నమ్మించింది. వారి మాటలు నిజమని నమ్మిన ఫిర్యాది ఈనెల ఆరోవ తేదీన డ్రైవర్ విజయ్తో కలిసి పందూరు గ్రామం నుంచి స్టువర్టుపురం గ్రామానికి వచ్చారు. ముందుగా రూపొందించుకున్న పథకం ప్రకారం, లక్ష్మి అలియాస్ పీరిగ కళ్యాణి, అంగడి చంద్రబాబు ఎలియాస్ చంద్ర, అంగడి ప్రసన్న కుమారి అలియాస్ అమ్ములు, అంగడి లోహిత్, చిన్నబోతుల భవాని శంకర్ అలియాస్ సన్నీ, మాదిగాని రామచంద్ర కుమార్ అలియాస్ పెద్ద పప్పు, అంగడి కావేరి, చిట్టి బాబు అలియాస్ గురవయ్య, కొండే అలియాస్ టి హరికృష్ణ, పీరిగ సందీప్ అలియాస్ నాని కలిసి పోలీసు వేషధారణలో వచ్చి తమను పోలీసులమని పరిచయం చేసుకుని, దొంగ బంగారం కొనడానికి వచ్చావా? అంటూ బెదిరించి ఫిర్యాది వద్ద ఉన్న రూ.6.50 లక్షలు నగదును తీసుకుని పరారయ్యారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. హరికృష్ణ పర్యవేక్షణలో వెదుళ్ళపల్లి ఎస్ఐ పి.భాగ్యరాజ్ తమ సిబ్బందితో కలిసి రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని దర్యాప్తు నిర్వహించారు. నిందితులు ఈ నెల 11న చీరాల మండలం తోటవారిపాలెం పోలేరమ్మ గుడి రోడ్డులో ఛీటింగ్ ద్వారా వచ్చిన డబ్బుతో పార్టీ చేసుకుంటున్నారనే కచ్చితమైన సమాచారంతో



వెదుళ్ళపల్లి ఎస్ఐ తన సిబ్బందితో ఆప్రదేశానికి చేరుకొని నేరానికి పాల్పడిన 7 గురు నిందితులను చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వారిలో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. వారి వద్ద నుండి రూ.4 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఏజేసీజే కోర్టులో హాజరుపరచనున్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. లక్ష్మి అలియాస్ పీరిగ కళ్యాణి, అంగడి ప్రసన్న కుమారి అలియాస్ అమ్ములు, అంగడి చంద్రబాబు, చిన్నబోతుల భవాని శంకర్ సన్నీ, మాదిగాని రామచంద్ర కుమార్, పెద్ద పప్పు, అంగడి కావేరి, దీప్తి, అంగడి లోహిత్, దీపు లను అరెస్టు చేశారు. ప్రజలు ఎవరైనా తక్కువ ధరకు బంగారం అమ్ముతాము బ్యాంక్ ఆభరణాలు విడిపించుకోలేకపోతున్నాము వంటి మాయా మాటలు నమ్మవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్ లేదా సమాచారం వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన వెదుళ్ళపల్లి పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

# స్వామిత్ర పథకంతో ప్రజలకు మేలు



రాయల్ జర్నలిజం (వేమూరు), జనవరి 12: గ్రామపంచాయతీ పరిధిలో నివాస స్థలాలలో ఇల్లు కలిగిన భూ యజమానులకు యాజమాన్య హక్కు కల్పించే స్వామీత్ర పథకం ప్రజలకు ఎంతో మేలుకరంగా ఉంటుందని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. స్వామిత్ర గ్రామసభల్లో భాగంగా సోమవారం మండలంలోని పెనుమర్రు, వరాహపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కంటక భూములో ఉంటూ ఎటువంటి హక్కుపత్రాలు లేకుండా ఉన్నవారికి ఈ పథకం ద్వారా ప్రభుత్వం భూ యాజమాన్య హక్కు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. సర్వే చేసి వారికి భూ హక్కు పత్రాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఒలంపిక్ లో సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థుల ప్రతిభ



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12: రాష్ట్ర స్థాయిలో ఒలంపిక్ గేమ్స్ సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ ప్రత్యేక అవసరాల గల విద్యార్థులు రాణించడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలానికి చెందిన ఏ. భార్గవ్ శ్రీరామ్, యం.రత్న కుమార్ రాష్ట్ర స్థాయిలో ఒలంపిక్ గేమ్స్ లో 100 మీటర్లు, 200 మీటరర్లు పరుగు పందెం లో మొదటి, మూడవ స్థానంలో విజేతలను, రేపల్లె మండలం, ప్రభుత్వ పాఠశాల నందు 10 వ తరగతి చదువుతున్న ఎస్.కె. అహ్మద్ జోనల్ లెవెల్ లో సిడబ్ల్యూ ఎస్ ఎన్, ఫర్ ఎవరెస్ట్ బేస్డ్ కాంప్ నందు బాపట్ల జిల్లా నుండి సెలెక్ట అయిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడల లో రాణించాలని విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఈ. కోఆర్డినేటర్ ఎం. జోష్ణ , ఐ ఈ ఆర్ పి. వి. సుకన్య, బి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సమస్యలు విన్నవించుకున్న 39 మంది అర్జీ దారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 12: ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపుతామని తెలిపారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 39 మంది తమ అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ , పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు ఇబ్బందులు.. ఎన్నాళ్లో ఇలా..?



అమరావతి :పేదలకు తక్కువ ధరకు నిత్యావసర సరుకులు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసింది. రేషన్ దుకాణాల ద్వారా రాయితీ ధరలపై నిత్యావసర సరుకులు అందిస్తోంది. అయితే ఏపీలో గత కొంతకాలంగా రేషన్ కార్డుదారులకు కందిపప్పు సరఫరా జరగడం లేదు. గోధుమపిండి, జొన్నలు, రాగులు, బియ్యం, చక్కెర అందిస్తున్న ప్రభుత్వం.. కందిపప్పును మాత్రం అందుబాటులో ఉంచలేదు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధరలు చుక్కలను అంటుతున్న నేపథ్యంలో కందిపప్పు కూడా అందించాలని ప్రజలు కోరుతున్నారు.నిత్యావసర వస్తువులను తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ సరఫరా వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులను రాయితీ ధరలపై ప్రజలకు అందిస్తోంది. వైసీపీ హయాంలో ఎండీఎస్ వాహనాల ద్వారా రేషన్ సరుకులను లబ్ధిదారులకు అందజేయగా.. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చింది. స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చి రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకతను తెచ్చిన ఏపీ ప్రభుత్వం.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే రేషన్ వివరాలు తెలిసేలా ఏర్పాట్లు చేసింది.మరోవైపు ఏపీలో రేషన్ కార్డుదారులకు సుమారుగా ఏడాది కాలంగా కందిపప్పు అందడం లేదు. రేషన్ కార్డుదారులకు బియ్యం, రాగులు, జొన్నలు, చక్కెర వంటి వాటిని ప్రభుత్వం రాయితీ మీద అందిస్తోంది. ఇటీవల గోధుమ పిండిని కూడా అందిస్తోంది. అయితే సుమారుగా ఏడాది కాలంలో కందిపప్పు మాత్రం అందడం లేదు. గతంలో కిలో కందిపప్పును రేషన్ దుకాణాల్లో 67 రూపాయల చొప్పున అందించేవారు.అయితే గత ఏడాది కాలంగా రేషన్ దుకాణాలను కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు ధర 120 రూపాయల నుంచి 140 రూపాయల వరకూ ఉంది. ఇంత మొత్తంలో డబ్బుపెట్టి కొనుగోలు చేయాలంటే సగటు మధ్య తరగతి జీవికి ఇబ్బందికరంగా మారుతోంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో ఒకట్రెండు నెలలు కందిపప్పు సరఫరా జరిగింది.అయితే ఆ తర్వాత కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. దీంతో రేషన్ కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు. జొన్నలు, రాగులు, గోధుమపిండిని కూడా అందిస్తున్న ప్రభుత్వం.. కందిపప్పును కూడా అందించాలని ప్రజలు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు కొనుగోలు చేసే పరిస్థితి లేదని.. ప్రభుత్వం రాయితీపై అందించాలని కోరుతున్నారు. సంక్రాంతికి పప్పన్నం తినలేకపోతున్నామని.. కనీసం వచ్చే నెలకు అయినా రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పును పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై రాజకీయ రచ్చ..



అమరావతి : అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు వ్యవహారం రాజకీయంగా రచ్చకు కారణమవుతోంది. ఈ వ్యవహారంపై సీపీఐ పార్టీ ఇప్పటికే ప్రభుత్వ తీరును తప్పుబట్టగా.. ఇప్పుడు బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సైతం విమర్శలు గుప్పించారు. ఎన్టీఆర్ మీద టీడీపీకి అంత ప్రేమా, గౌరవం ఉంటే సొంత డబ్బులతోనో, పార్టీ డబ్బులతోనో ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తే సహించేది లేదని.. ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు.ఏపీ రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు అంశం రాజకీయంగా చర్చకు కారణమవుతోంది. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు గురించి బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, మెమొరియల్ పార్క్ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందని బోడె రామచంద్ర యాదవ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేదన్న రామచంద్రయాదవ్.. ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు, మాజీ ఉద్యోగులకు పింఛన్లు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ఇంత దారుణమైన పరిస్థితిలో, ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కాంస్య విగ్రహాల రూపంలో కరిగించడానికి ప్రయత్నించడం ప్రభుత్వ ప్రాధాన్యాలు ఎలా ఉన్నాయో తెలియజేస్తోందన్నారు.ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని.. మరోవైపు అభివృద్ధి పనులకు డబ్బులు లేవని ప్రభుత్వం చెప్తోందన్నారు. ఇలాంటి పరిస్థితులలో 3500 టన్నుల కాంస్య విగ్రహాన్ని 1800 కోట్లు ఖర్చుచేసి ఏర్పాటు చేయాలని అనుకోవడం పాలనాపరమైన అవివేకమని విమర్శించారు. ప్రజలు పన్నులు చెల్లించడం ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వం తీసుకునే రుణాలను.. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలన్న రామచంద్ర యాదవ్.. రాజకీయ ప్రయోజనాలకు, రాజకీయ నేతల విగ్రహాలకు కాదని అన్నారు.మీకు ఎన్టీఆర్ అంటే నిజంగా ప్రేమ, గౌరవం ఉంటే.. మీ సొంత డబ్బులతో లేదా మీ పార్టీకి విరాళాల రూపంలో వచ్చిన సొమ్ముతో ఏర్పాటు చేయించాలన్నారు. అలా చేస్తే ఎవరూ అభ్యంతరం తెలియజేయవని.. ఇలాంటి విగ్రహాలను ప్రభుత్వ ధనం రూపాయి కూడా ఉపయోగించడానికి లేదన్నారు.పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన తెలుగోడి గర్వం.. యువతకు ఉపాధి కల్పించడమే తెలుగు వైభవమని రామచంద్రయాదవ్ అన్నారు. గ్రంథలయాలను అభివృద్ధి చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో లైబ్రరీలు, రీసెర్చి సౌకర్యాల మెరుగుదలను చేపట్టాలని సూచించారు. ఇలా కాదని విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేసినా.. ప్రజాధనంతో ఏ విగ్రహం కూడా ఏర్పాటు చేయకుండా బీసీవై పార్టీ ఉద్యమం చేపడుతుందని రామచంద్రయాదవ్ హెచ్చరించారు.

# ఏపీ ప్రభుత్వం నిర్ణయం.. ఇటు లబ్ధిదారులకు , అటు ఉద్యోగులకు.. ఇద్దరికీ మేలే..




అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రకాశం జిల్లాలోని 155 మినీ కేంద్రాలను.. మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయటంతో లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు వేతనం కూడా పెరగనుంది. దీంతో ఇటు లబ్ధిదారులకు, అటు ఉద్యోగులకు మేలు కలుగుతుందని అధికారులు చెప్తున్నారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడంతో పాటు.. మూడేళ్లలోపు చిన్నారులకు చదువుపై ఆసక్తి పెంపొందించేలా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అంగన్వాడీల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల బలోపేతం మీద దృష్టి పెట్టింది. ప్రకాశం జిల్లాలోని 155 మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేసి మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తోంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.మినీ అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల సంఖ్యతో పాటుగా లబ్ధిదారులు, ఇతర వివరాల ఆధారంగా మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తున్నారు. 155 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తున్న అధికారులు.. మరో 12 మినీ కేంద్రాలను సమీపంలోని కేంద్రాలలోకి విలీనం చేశారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలను మార్చటంతో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అందించే సేవలు మరింత పెరగనున్నా యి.మరోవైపు మినీ అంగన్వాడీ కేంద్రాలను ఒక్క అంగన్వాడీ కార్యకర్తతోనే నిర్వహిస్తారు. వీరికి ప్రభుత్వం ఏడు వేలు చొప్పున అందిస్తుంది. అయితే ఒక్కరే కావటంతో ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తి సెలవు పెట్టాల్సి వస్తే.. అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు మార్చటంతో ఇటు లబ్ధిదారులకు, అటు ఉద్యోగులకు ఇద్దరికీ ప్రయో జనం చేకూరనుంది. మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చటంతో అంగన్వాడీ కార్యకర్త వేతనం రూ.11500లకు పెరగనుంది. అలాగే ఒక సహాయకురాలిని నియమించనున్నారు. ఈ సహాయకురాలికి ఏడు వేల జీతం అందిస్తారు.మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయటంతో అంగన్వాడీ కేంద్రం పర్యవేక్షణ, నిర్వహణ సులభం కానుంది. అలాగే లబ్ధిదారులకు అందే సేవలు మరింత పెరుగుతాయని అధికారులు చెప్తున్నారు. అంగన్వాడీ కార్యకర్తల వేతనం కూడా పెరుగుతుందని.. సహాయకురాలు అందుబాటులోకి వస్తారని చెప్తున్నారు.

# సంక్రాంతి పండుగ వేళ వానలు..

అమరావతి :ఏపీలో సంక్రాంతి వేళ వర్షాలు కొనసాగుతున్నాయి. వాయుగుండం తీరం దాటిన నేపథ్యంలో సోమవారం పలు జిల్లాలలో వర్షాలు కురవనున్నాయి. చిత్తూరు, తిరుపతి జిల్లాలలో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాలలో తేలికపాటి వానలు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మరోవైపు వాయుగుండం తీరం దాటిన నేపథ్యంలో మంగళవారం నుంచి పొడి వాతావరణం నెలకొనే అవకాశాలు ఉన్నాయి.బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు (ూఅసష్త్రతీఖ ా్రతీఖసవంష్త్ర ఞఖఅఅ ఖఙూఞ్ఖవ) కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం పలు జిల్లాలలో వర్షాలు కురవనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. తిరుపతి, చిత్తూరు జిల్లాలలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. అలాగే కృష్ణా,బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఏపీలో శనివారం నాటి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడుతున్నాయి. అయితే వాయుగుండం బలహీనపడి తీరం దాటింది. అయితే దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద తక్కువగా ఉంది. వాయుగుండం తీరం దాటిన నేపథ్యంలో వర్షాలు కూడా క్రమంగా తగ్గుముఖం పట్టి పొడివాతావరణం ఏర్పడనుంది. మరోవైపు వర్షా?ల నేపథ్యంలో చలి తీవ్రత తగ్గగా.. ఉత్తర గాలుల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా సాధారణ ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పంటలు కాపాడుకునేందుకు చర్యలు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ధాన్యం ఆరబోసిన రైతులు.. అప్రమత్తంగా ఉండాలని, పంటను జాగ్రత్త తీసుకోవాలని సూచిస్తున్నారు. మరోవైపు



పిడుగులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లలో ఉండకూడదని.. పాడుబడిన భవనాలు, శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలకు దూరంగా ఉcడాలని సూచిస్తున్నారు.పిడుగులు పడే సమయంలో ఎలక్ట్రిక్ వస్తువులు ఆపివేయాలని, తెగిపడిన విద్యుత్ తీగల దగ్గరకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. కాచి, చల్లార్చిన నీటినే తాగాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. నిలువ ఉండే నీటికి దూరంగా ఉండాలని.. వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఏపీలో శరవేగంగా రహదారుల నిర్మాణం.. వారం రోజుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా.. కేవలం వారం రోజుల్లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నాలుగు గిన్నీస్ రికార్డులను సృష్టించింది. జనవరి 6న రెండు, జనవరి 11న మరో రెండు వరల్డ్ రికార్డులను నమోదు చేసింది. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. ఇది చైనా, జర్మనీ, అమెరికా కాదని.. సరికొత్త భారతం అని అన్నారు. ఈ ఘనత సాధించిన ఎన్‌హెచ్ఏఐ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అభినందనలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఎంతలా అంటే.. వారంలో రహదారుల నిర్మాణంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) నాలుగు గిన్నీస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో (554జీ) భాగంగా ఎన్‌హెచ్ఏఐ ఈ రికార్డులు నెలకొల్పింది. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం వంకరకుంట- సాతర్లపల్లి మధ్య ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యంలో పనులు మొదలుపెట్టిన రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ.. ఈ చరిత్రాత్మక ఘనత సాధించింది. ఏపీలో ఈ ఘనత సాధించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఈ విషయాన్ని తెలియజేశారు.“చైనా కాదు, జర్మనీ కాదు, అమెరికా కాదు, ఇది సరికొత్త భారత్. ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల నిర్మాణంలో కొత్త రికార్డులను సృష్టిస్తోంది ఈ న్యూజ్ భారత్. దీఖం కారిడార్‌లో 156 లేన్ కిలోమీటర్ల రహదారిని నిర్మించి.. 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీట్‌ను వేసింది. తద్వారా కేవలం వారం రోజుల్లోనే నాలుగు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించింది. ఈ ఘనత సాధించినందుకు చీనాూ×, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌లకు అభినందనలు” అని సోషల్ మీడియాలో పోస్టులో చంద్రబాబు పేర్కొన్నారు.

నాలుగు గిన్నీస్ రికార్డులు..

గిన్నీస్ రికార్డ్ 1 :
ఎన్‌హెచ్ఏఐ 6న పుట్టపర్తి సమీపంలో రెండు గిన్నిస్ రికార్డులను సృష్టించినట్లు ప్రకటించింది. బెంగళూరు- కడప- విజయవాడ కారిడార్ ప్యాకేజీ -2, ప్యాకేజీ-3లో ఈ రికార్డులు నమోదయ్యాయి. అందులో మొదటి రికార్డ్.. ఈ నెల 6వ తేదీన 24 గంటల వ్యవధిలో 28.95 కిలోమీటర్లు తారురోడ్డు నిర్మించారు. ఇంత వేగంగా రహదారి నిర్మించడం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

గిన్నీస్ రికార్డ్ 2 :
24 గంటల్లో10,675 టన్నుల బిటుమినస్ కాంక్రీట్nullqT (కంకర, తారు) ఉపయోగించడం కూడా ప్రపంచంలో ఇదే మొదటి సారి.

గిన్నీస్ రికార్డ్ 3 :
అనంతరం జనవరి 11న మరో రెండు రికార్డులతో గిన్నిస్ రికార్డులు నమోదు చేసినట్లు వెల్లడించింది. రాత్రింబవళ్లు 600 మందికిపైగా ఇంజనీర్లు, కార్మికులు ఏకధాటిగా పనిచేసి.. 156 లేన్ కిలోమీటర్ల (3 లేన్ల వెడల్పు 54 కిలోమీటర్లు) రహదారి నిర్మించారు. గత 84.4 లేన్ కిలోమీటర్ల రికార్డును బద్దలుకొట్టింది ఎన్ఎహ్ఏఐ.

గిన్నీస్ రికార్డ్ 4 :
ఇందుకోసం 57,500 టన్నుల బిటుమినస్ కాంక్రీట్(కంకర, తారు)ను ఉపయోగించి మరో గిన్నిస్ రికార్డు సృష్టించింది ఎన్‌హెచ్ఏఐ. దీంతో వారం రోజుల వ్యవధిలోనే 4 రికార్డులు సొంతమయ్యాయి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఉమ్మడి ఏపీ మాజీ సీఎం రోశయ్య ఇంట తీవ్ర విషాదం

హైదరాబాద్:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రోశయ్య సతీమణి శివలక్ష్మి (86) కన్నుమూశారు. వయోభారం, అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. రోశయ్య రాజకీయ ప్రస్థానంలో వెన్నంటి ఉంటూ, కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన శివలక్ష్మి నిరాడంబరతకు మారుపేరు. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, దివంగత కొణిజేటి రోశయ్య ఇంట్లో తీవ్ర విషాదం అలుముకుంది. రోశయ్య జీవిత భాగస్వామి కొణిజేటి శివలక్ష్మి (86) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె.. సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. రోశయ్య గారి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆమె ఆయన వెన్నంటే ఉండి, కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె మృతితో కొణిజేటి కుటుంబంతో పాటు సన్నిహితుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.శివలక్ష్మి నిరాడంబరతకు నిలువుటద్దంగా ఉండేవారు. రోశయ్య గారు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలక నేతగా, మంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఆపై గవర్నర్‌గా అత్యున్నత పదవులు అలంకరించినప్పటికీ శివలక్ష్మి ఎప్పుడూ తెర వెనుకే ఉండి కుటుంబ శ్రేయస్సును చూసుకున్నారు. పదవుల ఆడంబరం ఎప్పుడూ ఆమె దరి చేరలేదు. రోశయ్య ప్రజా సేవలో బిజీగా ఉన్న సమయంలో పిల్లల పెంపకం, ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఆయనకు మానసిక ధైర్యాన్ని అందించేవారు. 2021లో రోశయ్య మరణించిన తర్వాత ఆమె తన కుమారులు, కుటుంబ సభ్యులతో కలిసి అమీర్‌పేటలోని నివాసంలోనే ఉంటున్నారు.శివ లక్ష్మి మృతి వార్త తెలియగానే ఆమె నివాసానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు చేరుకుని నివాళులర్పిస్తున్నారు. రోశయ్య పార్టీలకతీతంగా అందరితో సత్సంబంధాలు కలిగి ఉండటంతో ఆయన సతీమణి మరణవార్త విని కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, బీజేపీకి చెందిన సీనియర్ నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ఆదర్శవంతమైన గృహిణిగా, సౌమ్యురాలిగా ఆమె పేరు గడించారని ప్రముఖులు కొనియాడారు.శివలక్ష్మి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రోశయ్య దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. అందరూ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇవాళ మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆమె



అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణలో ఫీలింగ్ గజ గజ.. దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. ముఖ్యంగా ఉత్తర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఉత్తర భారతదేశంలో మైనస్ డిగ్రీలతో వణికిస్తున్న చలి.. మన రాష్ట్రంలోనూ ప్రభావం చూపుతోంది. పొగమంచుతో ప్రయాణాలు కష్టమవుతున్నాయి. వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వైద్యుల హెచ్చరిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ రంగారెడ్డి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న పొడి గాలుల కారణంగా రాష్ట్రంలో ఈ మార్పులు సంభవించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పగటిపూట ఎండ కాస్త కనిపిస్తున్నా, సాయంత్రం నుంచే చలి తీవ్రత మొదలై తెల్లవారుజామున ప్రజలను గజగజ వణికిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 డిగ్రీల నుంచి 15 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. పొగమంచు కారణంగా రహదారులపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ సంబంధిత సమస్యల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ఉత్తర భారత దేశం ప్రస్తుతం చలి తీవ్రతకు అల్లాడిపోతుంది. రాజస్థాన్, జమ్మూ-కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సున్నా కంటే కిందకు పడిపోయాయి. రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌లో 2 డిగ్రీల సెంటిగ్రేడ్, బాడ్‌మేడ్‌లో -1 డిగ్రీ ఉష్ణోగ్రతలు నమోదయ్యి ప్రజలను వణికిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది కనిష్ఠంగా 2.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. దట్టమైన పొగమంచు కారణంగా విమాన, రైలు ప్రయాణాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. నోయిడా వంటి ప్రాంతాల్లో చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలకు జనవరి 15 వరకు సెలవులు ప్రకటించారు.కశ్మీర్ లోయలో అత్యంత కఠినమైన చలికాలం 'చిల్లై కలాన్ష కొనసాగుతోంది. శ్రీనగర్‌లో ఉష్ణోగ్రత -5.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోగా, శోపియాన్ జిల్లాలో అత్యల్పంగా -8.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక్కడి జలాశయాలు, పైపులైన్లలో నీరు గడ్డకట్టుకుపోతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న ఈ శీతల పవనాల ప్రభావం దక్షిణ రాష్ట్రాల పైన కూడా పడుతుండటంతో రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. చలి గాలుల నుంచి రక్షించుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## కరీంనగర్ జిల్లాలో మరో ప్రాంతం కలవబోతోంది.. స్వయంగా మంత్రి హామీ..

హైదరాబాద్: హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపడం ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజల అభీష్టానికి విరుద్ధంగా హుస్నాబాద్‌ను సిద్దిపేటలో కలిపిందని.. శాస్త్రీయంగా సరిహద్దులు మార్చినప్పుడు దీనిని పాత జిల్లాలోనే చేరుస్తామని భరోసా ఇచ్చారు. మరోవైపు.. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల సరిహద్దుల సవరణపై ప్రకటన చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఇదే క్రమంలో వంగర కేంద్రంగా 'పి.వి. నరసింహారావు జిల్లా' ఏర్పాటు చేయాలని ప్రజలు ధర్నాలు చేస్తున్నారు. పరిపాలనను సులభతరం చేసేలా జిల్లాల పునర్విభజన ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటోంది.తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజన వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలన్న డిమాండ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.హుస్నాబాద్ నియోజకవర్గంలోని జిల్లెలగడ్డలో అర్బన్ పార్కుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపిందని ఆయన విమర్శించారు. భౌగోళికంగా, పరిపాలనా పరంగా హుస్నాబాద్ ప్రజలకు కరీంనగర్‌తోనే విడదీయలేని అనుబంధం ఉందని గుర్తు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో జిల్లాల సరిహద్దుల మార్పులు చేపట్టినప్పుడు హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడం ఖాయమని ఆయన భరోసా ఇచ్చారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీని ఇప్పుడు ముఖ్యమంత్రిగా అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.ఇటీవల అసెంబ్లీ వేదికగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చేసిన ప్రకటన ఈ చర్చకు మరింత బలాన్ని చేకూర్చింది. గతంలో రాజకీయ లబ్ధి కోసమే చిన్న జిల్లాలను ఏర్పాటు చేశారని.. దీనివల్ల పాలనలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. జనాభా, విస్తీర్ణం, ప్రజల సౌకర్యాన్ని బట్టి జిల్లాల సరిహద్దులను సవరించేందుకు ఒక నిపుణుల కమిటీని వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా అశాస్త్రీయంగా విడిపోయిన మరికొన్ని మండలాలను పాత జిల్లాల్లో చేర్చాలని విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రభుత్వం వీటిని క్షుణ్ణంగా పరిశీలించి మున్సిపల్ ఎన్నికల లోపే ఒక స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. సర్వాయి పాపన్న పార్క్: జిల్లెలగడ్డ అర్బన్ పార్కుకు చారిత్రక నేపథ్యం ఉన్నందున దానికి 'సర్వాయి పాపన్న అర్బన్ పార్క్ష అని పేరు పెట్టాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతో పాటు ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన సాగించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా.. జిల్లాల పునర్వ్యవస్థీకరణ వార్తల నేపథ్యంలో మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జన్మస్థలమైన వంగరను కేంద్రంగా చేసుకుని 'పి.వి. నరసింహారావు జిల్లా'ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా బలంగా వినిపిస్తోంది. హుజూరాబాద్ లేదా ఇతర సమీప ప్రాంతాలను కలిపి ఆయన పేరుతో జిల్లాను ప్రకటించాలని ఇప్పటికే పలు ప్రాంతాల్లో ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నాయి.జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మొదలైతే హుస్నాబాద్ మార్పు అనేది ఒక ఆరంభం మాత్రమే అవుతుందని.. మరిన్ని జిల్లాలు, మండలాల సరిహద్దుల్లో భారీ మార్పులు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## తల్లి చనిపోయిందనుకుని కర్మకాండలకు రెడీ.. ఒక్క ఫోన్ కాల్, రెండేళ్ల నిరీక్షణకు హ్యాపీ ఎండింగ్

హైదరాబాద్:రెండున్నరేళ్లుగా కనపడకుండా పోయిన తల్లి చనిపోయిందనుకుని కర్మకాండలు కూడా సిద్ధం చేసుకున్న తరుణంలో ఊహించని ఫోన్ కాల్ ఆ కుటుంబాన్ని ఆనందంలో ముంచెత్తింది. మానసిక సమస్యలతో ఆసుపత్రి నుంచి వెళ్లిపోయిన వృద్ధురాలు ప్రాణాలతోనే ఉందని తెలియడంతో ఆ కుటుంబానికి కలిగిన సంతోషం వర్ణనాతీతం. విధి ఆడిన వింత నాటకంలో ఈ అద్భుత కలయిక అందరినీ ఆశ్చర్యపరిచింది.విధి ఆడిన వింత నాటకంలో ఒక కుటుంబం రెండున్నరేళ్ల పాటు కన్నీటి సంద్రంలో మునిగిపోయింది. కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లి కళ్లముందే మాయమైతే ఆ ఆవేదన వర్ణనాతీతం. ఇక ఆమె తిరిగి రాదన్న చేదు నిజాన్ని నమ్మి, సంప్రదాయం ప్రకారం ఆత్మశాంతి కోసం కర్మకాండలు నిర్వహించాలని నిర్ణయించుకున్న తరుణంలో.. ఒక ఫోన్ కాల్ ఆ ఇంటికి వెలుగును తీసుకొచ్చింది. మరణించింది అనుకున్న తల్లి ప్రాణాలతో ఉందన్న వార్త ఆ కుటుంబాన్ని పట్టలేని సంతోషంలో ముంచెత్తింది.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కంభం మండలం ఎల్.కోట గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి(70) అనే వృద్ధురాలు మానసిక సమస్యలతో బాధపడుతుండటంతో రెండున్నరేళ్ల క్రితం కుటుంబ సభ్యులు



చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ఒకరోజు ఎవరికీ చెప్పకుండా ఆమె ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు అన్ని ప్రాంతాల్లో గాలించినా, తెలిసిన వారందరినీ వాకబు చేసినా ఫలితం లేకపోయింది. మరోవైపు భార్య అదృశ్యమైన దిగులుతో ఆమె భర్త కేవలం మూడు రోజులకే కన్నుమూయడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.కాలం గడుస్తున్నా వెంకటలక్ష్మి ఆచూకీ దొరకకపోవడంతో, ఆమె మరణించి ఉంటుందని కుటుంబ సభ్యులు భావించారు. ఈ క్రమంలోనే ఆమెకు శాస్త్రోక్తంగా కర్మకాండలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇంటి గోడకు తగిలించేందుకు ఆమె ఫొటో ఫ్రేమ్‌ను కూడా సిద్ధం చేసి, బంధువులకు వర్తమానం పంపారు. సరిగ్గా ఇక్కడే విధి మలుపు తిరిగింది. ఖమ్మంలోని అన్నం సేవాశ్రమం నుంచి ఒక ఫోన్ కాల్ వచ్చింది. 'మీ అమ్మ మా వద్ద క్షేమంగా ఉంది.. వచ్చి తీసుకెళ్లండి' అన్న మాటలు వినగానే చిన్న కుమారుడు గురవయ్య ఆశ్చర్యంతో పాటు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు.ఖమ్మం పరిసర ప్రాంతాల్లో దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న వెంకటలక్ష్మిని 2023 జూలైలో పోలీసులు గుర్తించి అన్నం సేవాశ్రమానికి తరలించారు. ఆశ్రమ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు ఆమెకు సరైన చికిత్స అందించి, ఆప్యాయతతో చూసుకున్నారు. క్రమంగా కోలుకున్న ఆమె తన స్వగ్రామం, కొడుకుల వివరాలను వెల్లడించారు. దీంతో ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వారిని సంప్రదించారు. ఆదివారం ఖమ్మం చేరుకున్న కొడుకు గురవయ్య, తల్లిని చూడగానే కౌగిలించుకుని కన్నీటిపర్యంతమయ్యారు. ఆశ్రమ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించి, తల్లిని కొడుకుకు అప్పగించారు. ఈ అద్భుతమైన కలయిక వారి కుటుంబంలో ఒక పండుగలా మారింది.

## మేడారం మహా జాతరకు వేళాయె.. ఏ రోజు ఏం జరుగుతుంది..? ఉత్సవాల పూర్తి షెడ్యూల్ ఇదే

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రంగం సిద్ధమైంది. జనవరి 29న సమ్మక్క దేవత గద్దెపై ప్రతిష్ఠించబడటంతో పాటు, భక్తుల మొక్కుల సమర్పణ, దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సమయం దగ్గర పడుతోంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామం వనదేవతల రాక కోసం ముస్తాబవుతోంది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మల మహా జాతర గడియలు సమీపిస్తుండటంతో అటవీ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నాలుగు రోజుల పాటు అశేష జనవాహిని మధ్య జరిగే ఈ మహా ఉత్సవానికి ఇప్పటికే పూజారులు ముహూర్తాలు ఖరారు చేశారు.మహా జాతరకు రెండు వారాల ముందు నుంచే మేడారంలో ఆచార వ్యవహారాలు మొదలవుతాయి.

జనవరి 14 గుడిమెలిగే పండగ: దేవతలకు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

జనవరి 21న మండమెలిగే పండగ: జాతర విజయవంతం కావాలని కోరుతూ పూజారులు దేవతలను ప్రార్థిస్తారు. ఈ రెండు పండుగలు ముగియడంతోనే మేడారంలో జాతర వాతావరణం పీక్ స్టేజ్‌కు చేరుకుంటుంది.

వనదేవతలు గద్దెలకు చేరుకునే క్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగుతుంది.

జనవరి 27: మహబూబాబాద్ జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారానికి పయనమవుతారు.

జనవరి 28: కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరుతారు.

జనవరి 29 (కీలక ఘట్టం): చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క దేవతను పూజారులు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ సమయంలో భక్తుల పూనకాలు, శివసత్తుల విన్యాసాలతో అడవి దద్దరిల్లుతుంది.

జనవరి 30: భక్తులు సమర్పించే నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కులతో గద్దెలు



నిండిపోతాయి.

జనవరి 31: దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.

ఫిబ్రవరి 4న నిర్వహించే తిరుగువారం పండుగతో ఉత్సవాలు అధికారికంగా సమాప్తమవుతాయి. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.

## విశాఖలో యువతిపై ఆగంతకుడి దాడి.. అతనెవరో తెలిసిపోయింది.. అలా జరిగిందా?

విశాఖపట్నం: విశాఖలో యువతిపై గుర్తుతెలియని వ్యక్తి దాడి చేసిన ఘటనలో నిందితుణ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనను ఓ వ్యక్తి చెంపపై కొట్టాడని, బూతులు తిట్టాడంటూ ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే సోషల్ మీడియాలో వీడియో షేర్ చేసింది. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు.. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. యువతికి క్షమాపణలు చెప్పించారు. అయితే ఆ వ్యక్తికి మానసిక పరిస్థితి సరిగా లేదని సమాచారం. మరోవైపు పోలీసులను సీఎం చంద్రబాబు అభినందించారు. విశాఖ బ్రాండ్ దెబ్బతీసే ప్రయత్నాలను ఉపేక్షించవద్దని సూచించారు.విశాఖపట్నంలోని జగదాంబ సెంటర్‌లో ఓ యువతిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఆఫీసుకు వెళ్తున్న యువతిని ఓ వ్యక్తి చెంపపై కొట్టి, బూతులు తిట్టాడని సదరు యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో యువతిపై దాడి చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుణ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులను సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రెండు రోజుల కిందట జగదాంబ సెంటర్లో ఓ యువతిపై ఓ వ్యక్తి దాడి చేశారు. కొట్టడమే కాకుండా బూతులు తిట్టారంటూ ఆ మహిళ సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేశారు. అలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు.యువతి ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు.. ఈ ఘటనకు కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.



అయితే దాడి చేసిన వ్యక్తి మానసిక పరిస్థితి బాగోలేనట్లు సమాచారం. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ విషయం వెల్లడైనట్లు సమాచారం. మరోవైపు దాడి చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవటంపై యువతి స్పందించారు. స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా నిందితుడితో యువతికి క్షమాపణలు చెప్పించారు. ఈ సందర్భంగా నిందితుడు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని బాధిత యువతి నిర్ధారించుకున్నారు. నిందితుణ్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని పోలీసులను కోరారు. నిందితుడి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.మరోవైపు ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. పోలీసులను అభినందించారు. విశాఖలో శాంతిభద్రతల అద్భుత పనితీరుకు ఇదే నిదర్శనమన్నారు. ఏపీ పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నారన్న చంద్రబాబు.. మహిళల రక్షణ అంశంలో వైజాగ్ దేశంలోనే తొలిస్థానంలో ఉందని గుర్తు చేశారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే ప్రయత్నాలను సహించేది లేదన్న చంద్రబాబు.. ఇలాంటి ఘటనలు రాజకీయం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.బాధితురాలు విడుదల చేసిన వీడియో ప్రకారం.. ఆమె జగదాంబ సెంటర్ నుంచి ఆఫీసుకు నడుచుకుంటూ వెళ్తున్నారు. థియేటర్ సమీపంలో వెళు ండగా రాజాసాబ్ పోస్టర్ కనిపించింది. ప్రభాస్ ఫ్యాన్ అయిన యువతి ఆ పోస్టర్‌ను ఫోటో తీసింది. అయితే అదే సమయంలో ఓ వ్యక్తి ఆమె వద్దకు వచ్చాడు. గట్టిగా అరవడం మొదలుపెట్టాడు. కొద్దిసేపటికి యువతి చెంపపై కొట్టాడు. బూతులు తిట్టి అక్కడి నుంచి వెళ్లిపోయాడని.. యువతి వాపోయింది. అయితే అతను ఎందుకు తనను కొట్టాడో తెలియదని ఆమె వాపోయింది. ఆఫీసులోని వారికి ఫోన్ చేశానని.. వారు వచ్చి తీసుకెళ్లారంటూ వీడియోలో వాపోయింది.

# Securing the Chicken's Neck: India's Strategic Gamble in the East

In geopolitics, geography can be destiny. Few places illustrate this better than the Siliguri Corridor, often referred to as India's "Chicken's Neck." This slender 22-kilometre-wide strip of land is India's only physical link connecting the mainland to its eight northeastern states, including strategically vital Sikkim. Sandwiched delicately between Nepal, Bhutan, and Bangladesh, it represents both a critical artery and a profound vulnerability for India's territorial integrity and national security.The corridor's significance is easy to grasp when considering raw numbers alone. Disrupting this corridor would instantly sever connectivity to over 45 million Indian citizens. It would isolate an enormous geographical region, rich in natural resources yet vulnerable to instability and insurgency. In strategic terms, the corridor is an Achilles' heel, a pressure point that external powers — or even internal agitators — can exploit, potentially bringing enormous geopolitical leverage.Historically, the precarious nature of this corridor has been acknowledged repeatedly. In 2017, the Doklam standoff between India and China vividly highlighted the corridor's susceptibility. Chinese forces' push toward Bhutan's Doklam Plateau, alarmingly close to the corridor, was a calculated move to test Indian resolve. The intense 73-day standoff underscored just how quickly tension in the corridor could escalate, leaving India vulnerable and urgently signalling the need for vigilance and readiness.Today, new threats are emerging, reshaping India's strategic calculus. Most pressing is the warming relationship between Bangladesh and China. Historically, India has viewed Bangladesh as a neighbour with shared cultural ties and mutual economic interests. Yet recent diplomatic trends indicate a growing closeness between Dhaka and Beijing — one that alarms strategists in New Delhi.Chinese investment in Bangladesh has increased dramatically, particularly in critical infrastructure sectors. Projects such as the planned development of Lalmonirhat Airport, located unsettlingly close to the Siliguri Corridor, raise genuine concerns about dual-use capabilities. Such infrastructure, ostensibly civilian, could easily be repurposed for military objectives, providing China indirect leverage and Bangladesh an expanded strategic footprint. In geopolitical discourse, dual-use facilities represent latent threats. Lalmonirhat's proximity to the corridor suggests that even without overt hostility, China's expanded influence could complicate India's security posture. Infrastructure often precedes influence, and influence, in international relations, frequently leads to leverage.Chinese outreach to Bangladesh constitutes a deliberate and strategic manoeuvre to encircle India from the east, complementing Pakistan's persistent hostility from the west. Adding to India's anxieties is the recent rhetoric emanating from influential figures in Bangladesh. Retired Major General ALM Fazlur Rahman publicly suggested occupying northeast India if conflict erupts between India and Pakistan — an inflammatory statement revealing latent adversarial attitudes. Although unofficial, Rahman's sentiment is not isolated. Interim Chief Advisor of the Bangladesh Government Muhammad Yunus's cryptic warnings following his recent Beijing visit have further exacerbated anxieties in Indian strategic circles. While these statements may be dismissed as rhetorical excess, they signal undercurrents within Bangladesh's political and military establishments that are potentially susceptible to external influence.India's internal security concerns amplify the external threats. Radical statements by figures such as Sharjeel Imam, who once advocated blocking the corridor to pressure New Delhi politically, expose the corridor's internal vulnerabilities. Such provocations, though fringe and isolated, highlight that internal disruptions could align disastrously with external aggression, complicating India's defence strategy exponentially.Recognising these vulnerabilities, India is methodically fortifying its strategic posture around the Siliguri Corridor. A multi-layered strategy is now underway, blending infrastructure enhancement, military readiness, and strategic signalling. On the infrastructural front, India has significantly ramped up road and railway expansions, parallel tracks, highway widening, and enhanced airport capacities. These efforts aim to ensure seamless mobility of military forces and civilian supplies, reducing the corridor's inherent fragility. Militarily, India has dramatically enhanced its readiness. Frequent troop mobilisations, exercises simulating rapid response capabilities, and intensified drone-based surveillance systems are now routine. The Indian Army's Eastern Command, headquartered in Kolkata, has substantially increased its vigilance and response capabilities, sending clear deterrent signals to any potential aggressors.Strategic signalling has also intensified. Notably, Assam Chief Minister Himanta Biswa Sarma recently highlighted Bangladesh's comparable geographical vulnerabilities. Specifically, Sarma drew attention to Bangladesh's own "chicken necks": the North Bangladesh Corridor, which at 80 kilometres connects Rangpur to the rest of Bangladesh, and the narrower Chittagong Corridor, a mere 28 kilometres wide. By pointing out these reciprocal vulnerabilities, Sarma implicitly warned Bangladesh that provocations toward India's corridor would invite equivalent scrutiny and risk for Dhaka. From an economic and diplomatic angle, India has additional leverage. Bangladesh depends substantially on India for transit, energy resources, and trade. India could recalibrate these ties strategically, conditioning bilateral relations on Bangladesh's geopolitical alignment. However, any aggressive economic recalibration risks inadvertently pushing Bangladesh further toward China's embrace.It's a delicate diplomatic balancing act for New Delhi, requiring careful calibration, diplomacy, and restrained assertiveness. The interplay between coercion and cooperation defines India's current diplomatic strategy, emphasising India's historical preference for regional stability and collective economic advancement.The strategic implications of the China-Bangladesh nexus, if it solidifies, are profound. India's strategic community, including analysts such as Brahma Chellaney and C. Raja Mohan, consistently highlights the risks of a two-front geopolitical squeeze — from Pakistan in the west and potentially China-aligned Bangladesh in the east. In such a scenario, India's military and strategic resources would be stretched thin. India would have to simultaneously secure the vulnerable Siliguri Corridor and manage insurgent movements that external actors could exploit to destabilise internal security. Nevertheless, these heightened strategic tensions also clarify India's geopolitical priorities.The corridor's vulnerability starkly emphasises India's need for robust strategic autonomy. It reinforces the wisdom of deepening diplomatic ties, fortifying military preparedness, and ensuring comprehensive infrastructural readiness. It reminds policymakers of the imperative to engage constructively yet assertively with regional neighbours, ensuring regional stability on terms favourable to Indian interests. Historically, India has balanced regional leadership with restraint, preferring diplomacy over conflict. However, given the corridor's sensitivity, India's strategic patience cannot be mistaken for complacency or weakness.The Siliguri Corridor is more than just a geographical bottleneck. It symbolises India's resilience, determination, and

# Bhojpuri Cuisine: A well-rounded and delectable saga



Among its many gastronomic treasures, the Bhojpuri cuisine stands tall — a vibrant, earthy, and deeply rooted culinary tradition that speaks of the land's agricultural bounty, cultural resilience, and culinary ingenuityBihar was called Magadha in ancient times, with its current capital of Patna known as Pataliputra. It was, according to many records, one of the first empires built in India — and attributed to the Nanda dynasty. The legacy of the state is second to none with names of one of the greatest dynasties — the Mauryan dynasty, one of the greatest universities of all times — Nalanda, and one of the most prolific religions of the world — Buddhism, all of which had their beginnings in this iconic state of India. There is another regional gem that has made a significant contribution to our history, particularly that of Indian cuisine, and shines through on the Indian culinary map: Bihari food! It's like no other, with its repertoire being way beyond Litti Chokha (Litti is a spicy roasted dumpling prepared with roasted gram flour and spices, and Chokha is baked brinjal and potato mash with a lot of garlic and coriander), Dal Pitha (Pitha is made with rice flour dough and filled with a spicy lentil mixture; the lentils are cooked into a paste, mixed with spices, stuffed into dough and finally steamed or boiled) and Sattu Paratha (Sattu, i.e. Bengal Gram Flour blended with flavours and filled in wheat balls, then rolled and cooked with ghee; the ensuing Sattu Paratha is called Makuni). Such is the region's culinary legacy that it's impossible to do justice in a single write-up; therefore, in this piece, I will focus on the Bhojpuri cuisine — an integral, flavourful and absolutely delicious offering from the state. Bhojpuri cuisine is spread across Bihar, parts of eastern Uttar Pradesh, Jharkhand (part of Bihar till 2000) along with the Terai region of Nepal. It is rooted in the rural, agricultural lifestyle of the Bhojpuri people, is characterised by its mild and flavourful dishes which often use minimal spices, have a blend of local ingredients, and a slight influence from the neighbouring Awadhi cuisine. Rice and Wheat are the staple grains, while Maize, Barley and Pearl Millet are also consumed in varying degrees.The cuisine is known for its use of mustard oil and the "five spices" or panchphoran — which includes fenugreek, cumin, nigella, mustard and fennel seeds. This spice mixture is often used for tempering or to enhance the taste of vegetables and pulses. The health benefits of Bhojpuri cuisine are particularly immense, and they need to be underscored. The generous use of mustard oil in the cuisine is heart and gut-healthy. It helps to raise the good HDL cholesterol, and being a natural stimulant, it also enhances digestion and improves appetite. Not many know that the oil's high selenium content also helps reduce inflammation in the body. Additionally, the health-conscious can also do well to discover the delights of Makhana and Sattu — both staples of this cuisine. Sattu ka sharbat (a drink made from roasted gram powder flavoured with cumin powder and black salt) is the perfect way to boost your protein intake and stay cool from inside. Similarly, Sattu ka paratha and roti are yet another example of protein-packed foods which are beneficial for the muscles and bones of the body. Makhana — a low glycemic index, gluten-free seed — is a good source of protein and fibre, besides controlling blood pressure, owing to its low-sodium, high-potassium composition. They also deliver the rare-to-find vitamin B1 (thiamine) — that plays a key role in nerve, muscle and heart function, and is the key to converting the carbohydrates we eat to energy in the body. It's time to deep dive into the variety, and take a look at the broad canvas on which the Bhojpuri cuisine operates — clearly, there is something to satisfy every kind of taste bud.The uniqueness of the cuisine is seen through Baingan Badi ki sabzi — aubergine curry with sun-dried lentil dumplings or Badi, and assorted vegetables, Pachphoran Kohra — pumpkin cooked with five whole spices. Arwa rice, also known as 'Arwa Chaur' in Bhojpuri, is a type of rice grown exclusively in Bihar and Jharkhand. This is a small grain rice which has a very unique aroma and taste — it is also a good source of quality protein and carbohydrates. A marriage of flavours is seen in Noon Jaauri — rice cooked with salt, spices and vegetables (that can include green peas, carrot, cauliflower), chenna (fresh and unripened curd cheese), dal badis (lentil balls) and served with Raita, and Dahi Jaauri — partially cooked rice mixed with beaten curd, and spices are added to enhance the taste and flavour. A regional variation of the much-loved Khichdi is seen in Khatua — which is made using toor daal and rice and flavoured with lemon juice. Another dish, Adauri, is cooked using mustard oil, potatoes, onions, spices and Bhojpuri Aadouri (a special type of urad daal badi) and served with Makuni (roti filled with sattu) and some chutney. Both these dishes are particularly popular during the Chhath Puja season and have a rich cultural significance. Another local favourite is Bharbhara, a shallow-fried fritter made from gram flour, peas, vegetables and spices. It is a classic accompaniment with tea and coffee.The robust sweet flavours of the region are reflected through dishes like Tilkut, a nutty and sweet dish, made of sesame seeds and jaggery or sugar and presented in different shapes, Meethi Jaauri — cooking rice with jaggery or sugar and adding dry fruits and saffron, and Gurma — made from raw mango, sugar and wheat flour and served alone or with roti. The Balushahi, which is found in other states as well, is another popular sweet dish of this region; it is made from flour, yoghurt and ghee, which are deep fried and coated with sugar syrup — it is without doubt a delectable and sinful indulgence. A dish known for its unique texture and melt-in-mouth taste is Khaja — made by frying flour in ghee, and then dipping it in sugar syrup, making it crispy from outside and sweet and juicy from the inside. It is the continuity and the ability of the Bhojpuri cuisine to hold its own that stands out and passes the test of time with flying colours. The region is a powerhouse of formidable dishes that offer delicate and intense flavours along with a large variety. The cuisine, without doubt, celebrates the local produce and its availability, and entwines it with distinctive forms of preparation that uses Handi, Kadhai, Tava and Deg, and with the climatic conditions of the region.A great example of the last sentence is Girwachh / Rikwachh — leaves of Colocasia coated with a batter of gram flour and spices; these are then folded and deep-fried in hot oil, like fritters — and commonly consumed in monsoon season.The Bhojpuri cuisine is indeed a crown jewel, and its prolific and distinct taste needs to be showcased in a grand manner, and brought before our current and future generation with great alacrity. It is high time that the younger generation deep dives into the goodness of our regional cuisines, which are endowed and balanced with both flavour and nutrition. I am sure it will go a long way in benefiting their long-term health and wellness goals, thereby, contributing towards a more healthy and productive nation.

# Major Countries To Ban Twitter? What's Happening?



For the last few years, Twitter has been operating as the leading source of global news platform. At the latest development are suggesting that three major countries are proposing the area to ban the usage of Twitter.The UK Government is reportedly working with Canada and Australia on discussions that could lead to a coordinated ban on X, according to a report by The Telegraph. The move is linked to growing concerns over harmful content on the platform, particularly related to artificial intelligence features and content moderation failures. UK officials are said to be examining whether X is complying with domestic online safety laws, with regulators being asked to explore all available enforcement options.These include heavy fines, service restrictions, or in the most extreme case, a full ban if the platform is found to be in serious breach. The idea behind working with allied countries is to avoid isolated action and instead apply collective pressure that would be harder for the company to ignore. While the Telegraph report suggests talks are underway, there is no official confirmation that a final decision has been taken or that all three countries have agreed on a joint ban. Canada and Australia have so far expressed concerns similar to those raised in the UK, especially around user safety, misinformation, and the misuse of AI tools.Elon Musk has responded strongly to the reports, accusing governments of attempting to suppress free speech. The situation is still evolving, but it highlights a growing global push by governments to hold major social media platforms accountable under stricter digital safety laws.

# Shocker: What's This Mystery Weapon That U.S. Used?

The United States administration recently enforced a complete capture of Venezuelan president and this is one of the major developments in geo politics.A dramatic and highly controversial claim has surfaced online, alleging that the United States deployed a powerful mystery weapon during a covert raid aimed at capturing Venezuelan President Nicolas Maduro.According to a witness account shared on X by the White House press secretary and later highlighted by the New York Post, Venezuelan soldiers were allegedly incapacitated within moments of the operation beginning.The account describes troops collapsing to their knees, bleeding from their noses, and vomiting blood, with no visible explosions or conventional gunfire reported at the scene.The sudden and severe physical reactions have fueled speculation about the use of an advanced non conventional weapon, possibly involving directed energy or chemical based technology. Supporters of the claim argue that the symptoms suggest something far beyond standard crowd control or military equipment.However, no official confirmation has been issued by the US government or the Pentagon. Venezuelan authorities have also not released any medical or forensic evidence to substantiate the allegations.Independent verification remains absent, and experts warn against drawing conclusions from a single witness account circulated on social media.The claim has nonetheless ignited intense debate online, with critics calling it disinformation while others view it as proof of secretive modern warfare capabilities. Until credible evidence emerges, the incident remains shrouded in uncertainty, speculation, and political tension.

# Another Fraud By Indians In USA: Danger Bells Ringing!



The volume of the dangerous fraud activities committed by the Indian community in the United States has been on a raise and this trend is not going down in the near future either.With a large population of the Indian student community, travelling to the United States for higher studies and better employment opportunities, the volume of the antisocial activities done by the community has also gone up.Now a shocking and dangerous fraud that is being committed by Telugu students and also other Indian students in the United States has come to light and great caution needs to be exercised in this regard.Recently, there has been an increase in fraud cases involving people from Indian and particular Telugu student community in the Dallas area.Allegedly, people are ordering food from restaurants using credit cards and then reporting the charge as fraud after receiving the food. When this happens, banks reverse the payment, and the restaurant loses money. But the hard fact here is that this is fraud. It is illegal and wrong. It is being heard that restaurants are taking this very seriously. They are reportedly checking CCTV footage, saving order details, and keeping video evidence.This is not only a restaurant issue ans even and credit card companies are involved too. If fraud is proven, it can lead to police cases, legal problems, visa issues, loss of student status, and even jail term. At a time when the Trump administration is revoking visas even for small crimes, such credit card frauds and restaurant charges could lead to lethal consequences. The Indian community has been strictly warned against the same at all costs


# HC Shocker To Kodi Pandalu, But Will It Happen?

The Sankranti season is particularly prevalent in the Godavari district of Andhra Pradesh and one of the common tradition traditions here is obviously the famous Kodi Pandalu (hen fight). This has been going on for several decades and is not likely to slowdown in the future either.However, the matter is frequently in the jurisdiction of the court as this comes under animal cruelty and also charge of gambling.Incidentally, the matter again came to the jurisdiction of the Andhra Pradesh High Court and they had a pretty strong verdict in this matter today.The High Court pointed out that the Kodi Pandalu and other Gambling activities must be stopped at any cost and added that there is no leeway for the same. The court instructed the authorities to stop these activities at any cost and even implement 144 section if needed. It is evident that the Andhra Pradesh High Court is very serious in this case and has called for strict measures against the same.However, this is a very common practice in these areas and they even bring a lot of





crowds to the Godavari region which in turn contributes to the revenue. Historical speaking, the police department has been rather complacent about these activities at large. But considering the latest court order, we have to see if there would be any change in course of action.

# Meet Acting President Of Venezuela, Donald Trump!



The President of United States, Donald Trump has been taking several radical and reformative decisions with regard to global administration, and the recent conquering of Venezuela is a testament of the same.US President Donald Trump has triggered widespread debate after posting an edited image of himself labelled as the "Acting President of Venezuela."The image was shared on his Truth Social platform and appeared styled like an online encyclopedia entry, listing Trump as the incumbent leader of Venezuela while also referencing his status as the 45th and 47th President of the United States.The post quickly went viral, drawing sharp reactions across political circles and social media. Many users viewed it as provocative political messaging rather than a serious claim, while critics called it irresponsible amid Venezuela's ongoing instability.Supporters, however, dismissed it as classic Trump satire aimed at mocking Nicolás Maduro's leadership and highlighting US involvement in recent developments surrounding Venezuela.The timing of the post is notable, coming amid reports of heightened US action related to Venezuela and continued international pressure on the Maduro regime. However, there has been no official statement from the US government recognizing Trump or any US figure as holding authority over Venezuela. Constitutionally, Venezuela has its own internal mechanisms for leadership transitions.Political analysts largely agree the image has no legal or diplomatic meaning and is instead symbolic content designed to dominate headlines. As with many of Trump's social media posts, the move has reignited global discussion, blurring the line between political messaging, provocation, and digital spectacle.







# అలా అరవడం నాకు నచ్చదు: విరాట్ కోహ్లీ



తన బ్యాటింగ్ కోసం ఇతర ఆటగాళ్లు ఔటైనప్పుడు అభిమానులు పెద్దగా అరవడం తనకు ఏ మాత్రం నచ్చదని టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అన్నాడు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని తాను అర్థం చేసుకోగలనని, కానీ ఇది ఏ మాత్రం సరికాదని అభిప్రాయపడ్డాడు. గతంలో ధోనీ భాయ్అబశ్రీశ్రీకి ఇలానే జరిగిందని గుర్తు చేశాడు. తాను రికార్డులను పట్టించుకోవడం లేదని, జట్టు గెలుపే తనకు ముఖ్యమని చెప్పాడు.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ(91 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 93) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. కోహ్లీ సెంచరీ చేజారినా ఈ మ్యాచ్‌లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. భారత విజయంలో కీలక పాత్ర పోషించిన కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. ఈ అవార్డ్ స్వీకరణ సందర్భంగా బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన కోహ్లీ.. సెంచరీ చేజారినందుకు తనకు ఎలాంటి బాధ లేదన్నాడు. సెంచరీలు, రికార్డుల కంటే అభిమానుల ముఖాల్లోని చిరునవ్వు తనకు మరింత సంతోషాన్నిస్తుందని స్పష్టం చేశాడు.'నేను ఈ అవార్డులన్నింటినీ మా అమ్మకు పంపిస్తాను. ఆవి చూసి ఆమె ఎంతో గర్వపడుతుంది. అంతేకాకుండా వాటిని భద్రంగా పెడుతుంది. నా మొత్తం ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. ఒక కల నిజమైనట్లుగా అనిపిస్తుంది. నా సామర్థ్యాలు ఏంటో నాకు బాగా తెలుసు. ఈ స్థాయికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడాల్సి వచ్చింది. దేవుడు నాకు ఊహించిన దానికంటే ఎంతో ఎక్కువ ఇచ్చాడు. అందుకు నేను ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను.నిజాయితీగా చెప్పాలంటే.. నేను మైలురాళ్ల గురించి ఆలోచించడం లేదు. ఒకవేళ మేం ముందుగా బ్యాటింగ్ చేసి ఉంటే.. నేను ఇంకా దూకుడుగా ఆడేవాడిని. అనుభవం అనేది ఎప్పుడూ ఉపయోగపడు తుంది. కానీ జట్టును విజయ తీరాలకు చేర్చడమే నా ప్రధాన లక్ష్యం. మూడో స్థానంలో బ్యాటింగ్ చేసేటప్పుడు పరిస్థితి క్లిష్టంగా ఉంటే.. వినూత్న షాట్లు ఆడకుండానే ఎదురు దాడి చేయాలన్నది నా ప్రాథమిక ఆలోచన. తొలి 20 బంతుల్లోనే వేగంగా ఒక భాగస్వామ్యాన్ని నిర్మించగలమని ఈ రోజు నాకు అనిపించింది. అందుకే ఆరంభంలో దూకుడుగా ఆడి వేగంగా పరుగులు చేశాను.నా కంటే ముందు బ్యాటర్ ఔట్ అయినప్పుడు ప్రేక్షకులు అరవడం నాకు అస్సలు నచ్చదు. గతంలో ధోనీ భాయ్ విషయంలో ఇలా జరిగేది. ప్రేక్షకుల ఉత్సాహాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ నేను మాత్రం ఆటపై మాత్రమే ఫోకస్ పెట్టడానికి ప్రయత్నిస్తాను. ప్రేక్షకులు నా ఆటను చూడటానికి వస్తున్నందుకు నేను చాలా కృతజ్ఞుడిని. అది నా అదృష్టం కూడా. అభిమానుల ముఖాల్లో చిరునవ్వు చూడటం నాకు మరింత ఆనందాన్ని ఇస్తుంది.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు.

# అతని కోసమే అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించలేదు: శుభ్‌మన్ గిల్

మహమ్మద్ సిరాజ్ కోసమే న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో అర్ష్‌దీప్‌సింగ్‌ను ఆడించలేదని టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఎక్కువగా వన్డే మ్యాచ్‌లు లేకపోవడంతో ఆటగాళ్లను రొటేట్ చేస్తున్నామని స్పష్టం చేశాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వడోదర వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.సౌతాఫ్రికాతో జరిగిన గత వన్డే సిరీస్‌లో అర్ష్‌దీప్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేసినా అతన్ని పక్కనపెట్టడం ఏంటి? అనే ప్రశ్నలు వచ్చాయి. గంభీర్ తన ఫేవరేట్ ప్లేయర్లు హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణల కోసం అర్ష్‌దీప్ సింగ్‌కు అన్యాయం చేస్తున్నాడనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఉన్న అర్ష్‌దీప్‌ను ఇలా పక్కనపెడితే అతని రిథమ్ దెబ్బతిని, ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని అశ్విన్ వంటి మాజీ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ వ్యవహారంపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ప్రశ్నించగా.. అతను వివరణ ఇచ్చాడు. ఆటగాళ్ల రొటేషన్ పాలసీలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశాడు. తన వ్యక్తిగత ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేసిన గిల్.. విరాట్ కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపించాడు. బ్యాటింగ్‌ను కోహ్లీ చాలా సులువు చేస్తున్నాడని తెలిపాడు. వాషింగ్టన్ సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ గాయమైందని, స్కానింగ్ తర్వాతే క్లారిటీ వస్తుందని చెప్పాడు.'ఛేజింగ్‌లో జట్టు విజయానికి తోడ్పడటం అందించడం గొప్ప అనుభూతినిస్తుంది. క్రీడాకారులు అంతా ప్రస్తుతం జరుగుతున్న దానిపై ఫోకస్ పెట్టడం చాలా ముఖ్యం. నేను కూడా అదే చేయడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం కోహ్లీ బ్యాటింగ్‌ను చాలా సులువు చేస్తున్నాడు. ఇలాంటి పిచ్‌లపై ఇన్నింగ్స్ ప్రారంభించడం కష్టం. కోహ్లీ బ్యాటింగ్‌ను అనుకరించడం కూడా అంత సులువు కాదు.అతను ఇలాగే పరుగులు చేస్తూ ఉండాలని ఆశిస్తున్నా. గత సిరీస్‌లో అర్ష్‌దీప్ సింగ్ బాగా రాణించాడు. ఆ సిరీస్‌లో సిరాజ్ లేడు. ఎక్కువ వన్డే మ్యాచ్‌లు కూడా లేవు కాబట్టి ఆటగాళ్లను రొటేట్ చేయాలనుకున్నాం. అందులో భాగంగానే తొలి వన్డేలో అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతి ఇచ్చి సిరాజ్‌ను ఆడించాం. వాషింగ్టన్ సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ గాయమైంది. స్కానింగ్ తర్వాతే అతని గాయం తీవ్రత తెలియనుంది.'అని కేఎల్ రాహుల్ చెప్పుకొచ్చాడు.

# మన శంకర వరప్రసాద్ గారు మూవీ రివ్యూ

**నటీనటులు: చిరంజీవి- నయనతార- వెంకటేష్ దగ్గుబాటి- సచిన్ ఖేడ్కర్- కేథరిన్ థ్రెసా- జరీనా వాహబ్- శరత్ సక్సేనా- హర్షవర్ధన్- అభినవ్ గోమఠం- మాస్టర్ రేవంత్- సుదేవ్ నాయర్ తదితరులు**

**సంగీతం: భీమ్స్ సిసిరోలియో**

**ఛాయాగ్రహణం: సమీర్ రెడ్డి**

**నిర్మాతలు: సాహు గారపాటి- సుష్మిత కొణిదెల**

**రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి**



**తన చివరి చిత్రం 'భోళా శంకర్'తో అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేశాడు మెగాస్టార్ చిరంజీవి. మళ్లీ ఓ మంచి సక్సెస్ కోసం చూస్తున్న ఆయన.. హిట్ మెషీన్ గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడితో జట్టు కట్టారు. వీరి కలయికలో తెరకెక్కిన చిత్రమే.. మన శంకర వరప్రసాద్ గారు. గత ఏడాది సంక్రాంతి పండక్కి వెంకీ హీరోగా తీసిన 'సంక్రాంతికి వస్తున్నాం'తో సంచలనం రేపిన అనిల్.. ఈసారి చిరు సినిమాతోనూ ఆకట్టుకున్నాడా? తెలుసుకుందాం పదండి.**

**కథ:** వరప్రసాద్ (చిరంజీవి) ఇంటలిజెన్స్ విభాగంలో అధికారి. హోం మంత్రి (శరత్ సక్సేనా)ని ఒక పెద్ద ప్రమాదం నుంచి వరప్రసాద్ కాపాడడంతో.. బదులుగా తనకేమైనా చేయాలనుకుంటాడు మినిస్టర్. అప్పుడే తన నుంచి విడిపోయిన భార్య శశిరేఖ (నయనతార) గురించి చెబుతాడు. మళ్లీ భార్యా పిల్లల్ని కలవాలని ఉన్నప్పటికీ వాళ్లను వరప్రసాద్.. మంత్రి సాయంతో మళ్లీ వారికి చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తాడు. ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి.. ఇంతకీ భార్య నుంచి అతనెందుకు విడిపోయాడు.. శశిరేఖను అతను మళ్లీ మెప్పించి ఆమెకు చేరువ కాగలిగాడా.. పిల్లలు తనకు దగ్గరయ్యారా.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.


**కథనం-విశ్లేషణ:** ఒకప్పుడు వైభవం చూసిన స్టార్ హీరోలు.. ఇప్పుడు వారి స్థాయికి తగ్గ సినిమాలు అందించలేకపోతుంటే అభిమానుల బాధ వర్ణనాతీతం. ఆ స్థితిలో ఆ హీరోల స్టైల్.. వారి బలాన్ని అర్థం చేసుకుని.. అభిమానుల ఆకాంక్షలకు తగ్గట్లుగా చూపించి మెప్పించే దర్శకులు కొందరుంటారు. 'గబ్బర్ సింగ్'తో హరీష్ శంకర్.. 'ఓజీ'తో సుజీత్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను అలాగే చూపించి అభిమానులను ఆనందంలో ముంచెత్తారు. మెగాస్టార్ చిరంజీవిని కొన్నేళ్ల ముందు బాబీ 'వాల్తేరు వీరయ్య'లో వింటేజ్ స్టయిల్లో ప్రెజెంట్ చేసి అభిమానులను అలరిస్తే.. ఇప్పుడు అనిల్ రావిపూడి కూడా అదే బాట పట్టాడు. అనిల్ చాలా సినిమాల్లాగే ఇందులోనూ చెప్పుకోదగ్గ కథేమీ లేదు. ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేసే మలుపులు లేవు. పేలిపోయే ఎపిసోడ్లు లేవు. కామెడీ కూడా కడుపు చెక్కలయ్యేలా ఏమీ లేదు. కానీ రెండున్నర గంటల పాటు పెద్దగా బోర్ కొట్టించకుండా టైంపాస్ చేయించే వినోదానికి మాత్రం ఇందులో ఢోకా లేదు. అన్నింటికీ మించి చిరు ఫిల్మోగ్రఫీలోని టాప్ ఎంటర్టైనర్లను గుర్తుకు చేస్తూ సాగిన వింటేజ్ స్టైల్ వినోదం.. మెగా అభిమానుల కడుపు నింపేస్తుంది.మెగాస్టార్ చిరంజీవి పెద్ద మాస్ హీరో. హీరోయిజాన్ని పండించడంలో ఆయన స్టైలే వేరు. డ్యాన్సులు.. ఫైట్ల గురించి అయితే చెప్పాల్సిన పనే లేదు. ఐతే చిరు గొప్పదనం గురించి మాట్లాడేటపుడు ఈ ప్రత్యేకతల గురించి మాట్లాడుకున్నంతగా.. ఆయన కామెడీ టైమింగ్ గురించి చర్చించుకోరు. స్టార్లు కామెడీ చేయడాన్ని హీరోయిజంలో భాగంగా పరిగణించకపోవడం అందుకు కారణం కావచ్చు. కానీ చిరు కామెడీ టైమింగ్ ను సరిగ్గా వాడుకుంటే ఏ స్థాయిలో వినోదం పండుతుందో.. 'అన్నయ్య' లాంటి సినిమాలు ఉదాహరణ. ఆ సినిమాలో కామెడీ క్లిప్స్ ఇప్పటికీ సామాజిక మాధ్యమాల్లో తిరుగుతుంటాయి. అందుకే అనిల్ రావిపూడి.. చిరులోని ఆ బలాన్ని ఫుల్లుగా వాడుకోవడానికి ప్రయత్నించాడు. కామెడీ రాయడంలో తీయడంలో అనిల్ పట్టు కూడా తోడవడంతో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నవ్వులకు ఢోకా లేకపోయింది. అలా అని ఇందులో పగలబడి నవ్వుకునే స్థాయిలో మాత్రం కామెడీ ఎపిసోడ్లు లేవు. 'సంక్రాంతికి వస్తున్నాం'లో బుల్లిరాజు ఎపిసోడ్ లాంటిది ఇందులో లేకపోవడం మైనస్. ఇక 'భగవంత్ కేసరి'ని మినహాయిస్తే.. అనిల్ సినిమాల్లో కథ ఎప్పుడూ వీకే. ఇది కూడా అందుకు మినహాయింపు కాదు. ఈ విషయంలో ఎంత తక్కువ అంచనాలతో ఉన్నా నిరాశ తప్పదు. చిరు రేంజికి ఇలాంటి కథ.. ఇలాంటి విలనా అనిపించేలా చిన్న పరిధిలో.. మరీ మామూలుగా సాగిపోయే స్టోరీ లైన్, విలన్ క్యారెక్టర్ నిరాశకు గురి చేస్తాయి.

తన నుంచి విడిపోయిన మాజీ భార్యను తిరిగి కలుసుకోవడానికి ఒక వ్యక్తి చేసే ప్రయత్నమే 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా. ఏదో ఒక కథంటూ ఉండాలి కాబట్టి మొక్కుబడిగా ఒక లైన్ అనుకున్నట్లుగా ఉంటుందే తప్ప ఎక్కడా స్టోరీని సీరియస్ గా తీసుకునే పరిస్థితి ఉండదు. మాజీ భార్యతో హీరో కలవడానికి కష్టపడే కథలు చాలా చూశాం కాబట్టి కొత్తగా ఏమీ అనిపించదు. ఐతే అనిల్ ఫోకస్ అంతా.. చిరును ఈ వయసులో ది బెస్ట్ గా ఎలా ప్రెజెంట్ చేయాలి.. ఆయన కామెడీ టైమింగ్ ను ఎలా వాడుకోవాలన్న దాని మీదే నిలిచింది. చిరు సినిమాలు ఎన్నింటినో స్టడీ చేసి సన్నివేశాలు రాసుకున్నట్లుగా అనిపిస్తుంది. "మిస్ జ్వాలా.. ఆ రోజు రాత్రి ఏం జరిగింది" అన్న డైలాగులు పలికినపుడు 'చంటబ్బాయి'.. తన మామను ఏడిపిస్తున్నపుడు.. డ్యాన్స్ చేస్తున్నట్లుగా నడిచి వస్తున్నపుడు 'శంకర్ దాదా ఎంబీబీఎస్'.. "నా వాట్సాప్ నంబర్ అన్ బ్లాక్ చేయవా" లాంటి డైలాగులు చెప్పినపుడు 'జై చిరంజీవ', 'అన్నయ్య'.. ఇలా చాలా సినిమాలను గుర్తు చేస్తూ చిరు అభిమానులకు నోస్టాల్జిక్ ఫీలింగ్ ఇస్తూ సన్నివేశాలను నడిపించాడు అనిల్. చిరు అభిమానులే కాక సామాన్య ప్రేక్షకులూ ఎంజాయ్ చేసేలాగే సాగుతాయి ఈ సీన్లు. ఆరంభ సన్నివేశాల నుంచి చిరు ఒక టెంపోలో కనిపిస్తాడు. ఒక టైమింగ్ సెట్ చేసుకుని.. అదే ఫ్లోలో చివరి వరకు సాగిపోయాడు. ఎక్కడా బ్రేక్ అన్నదే లేదు.

కామెడీ ప్రధానంగా సాగే సినిమాలో అక్కడక్కడా ఎమోషనల్ టచ్ కూడా ఇచ్చాడు దర్శకుడు. తండ్రి-పిల్లల మధ్య వచ్చే సన్నివేశాలు టచింగ్ గా అనిపిస్తే.. అలాగే అత్తాకోడళ్ల మధ్య ఒక సీన్ ఆలోచింపజేసేలా ఉంటుంది. భర్తలను ఏడిపించే భార్యల మీద సెటైరిగ్గా నడిపిన ఒక ఎపిసోడ్ కూడా బాగానే పేలింది. ఐతే ప్రథమార్ధంలో ఉన్న వేగం.. ద్వితీయార్ధంలో కనిపించదు. కథ మీద ముందే ఒక ఐడియా వచ్చేయడం.. కొత్తగా ఏమీ లేకపోవడం.. సన్నివేశాలు రిపీటీటివ్ గా అనిపించడం ఫ్లోను కొంచెం దెబ్బ తీశాయి. వెంకటేష్ రంగప్రవేశంతో కొంచెం ఉత్సాహం వస్తుంది. చిరు-వెంకీ సీన్లు ఆహా ఓహో అనుకునే రేంజిలో లేకపోయినా.. సినిమా కొంచెం డల్లుగా నడుస్తున్న టైంలో ఉత్సాహాన్ని తీసుకొస్తాయి. క్లైమాక్స్ అయితే సాధారణంగా అనిపిస్తుంది. ఓవరాల్ గా 'మన శంకర వరప్రసాద్ గారు' చిరును వింటేజ్ స్టైల్లో ప్రెజెంట్ చేస్తూ.. టైంపాస్ వినోదాన్ని అందించడంలో సక్సెస్ అయింది. సంక్రాంతి టైంలో ఎక్కువ అంచనాలు పెట్టుకోకుండా ఫ్యామిలీతో రెండున్నర గంటలు కాలక్షేపం చేయడానికి ఢోకా లేని సినిమా ఇది.

**నటీనటులు:** 'మన శంకర వరప్రసాద్ గారు' మేకింగ్ దశలో ఉండగా.. విడుదల ముంగిట చిరు అభిమానుల్లో ఎన్నో భయాలు-సందేహాలు కలిగి ఉండొచ్చు కానీ.. సినిమా మొదలైన కాసేపటికే అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. చిరు ఎంతో ఓన్ చేసుకుని చేసిన క్యారెక్టర్ ఇదని అర్థమవుతుంది. చిరు లుక్.. స్టైలింగ్ లో కొన్ని చోట్ల అసహజత్వం ఇబ్బంది పెడుతుంది కానీ.. ఈ వయసులో ఆయన్ని ఉన్నంతలో ది బెస్ట్ గానే చూపించాడు అనిల్. నయనతార శశిరేఖ పాత్రకు పర్ఫెక్ట్ గా కుదిరింది. ఆ పాత్రకు ఆమె పూర్తి న్యాయం చేసింది. ఇదేమీ అరుదైన పాత్ర కాదు కానీ.. క్యారెక్టర్ తీరును బట్టి చూస్తే ఆమె మాత్రమే చేయగలదిగా అనిపిస్తుంది. సొంతంగా తనే డబ్బింగ్ కూడా చెప్పుకోవడం, అది బాగుండడం విశేషం. సచిన్ ఖేద్కర్ హీరోయిన్ తండ్రి పాత్రలో బాగా చేశాడు. వెంకటేష్ ఉన్న 20 నిమిషాలు ఆకట్టుకున్నాడు. కేథరిన్ థ్రెసా.. హర్షవర్ధన్.. అభినవ్ గోమఠం.. తమ పాత్రల పరిధి మేరకు నటించారు. విలన్ సుదేవ్ నాయర్ జస్ట్ ఓకే అనిపిస్తాడు. తన పాత్రలో పెద్దగా విషయం లేదు. చిరు తల్లి పాత్రలో జరీనా వాహబ్ తక్కువ సన్నివేశాల్లోనే తన ప్రత్యేకతను చాటుకున్నారు. 'సంక్రాంతి వస్తున్నాం' బుల్లి రాజు పాత్రధారి రేవంత్.. ఇందులో మామూలే. చాన్నాళ్ల తర్వాత తెలుగు స్క్రీన్ మీద కనిపించిన శరత్ సక్సేనా జస్ట్ ఓకే అనిపించాడు.

**సాంకేతిక వర్గం:** భీమ్స్ సిసిరోలియో పాటలు ఆకట్టుకుంటాయి. అన్నింట్లోకి శశిరేఖ పాట హైలైట్ గా నిలిచింది. ఈ పాట టైమింగ్- చిత్రీకరణ బాగా కుదిరాయి. హుక్ స్టెప్ సాంగ్.. మీసాల పిల్ల కూడా ఆకట్టుకుంటాయి. భీమ్స్ నేపథ్య సంగీతం మాత్రం సోసోగా సాగింది. సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ కలర్ ఫుల్ గా సాగాయి. సినిమాలో క్వాలిటీకి ఢోటకా లేదు. అవసరమైన మేర ఖర్చు పెట్టారు. రిచ్ గా తీశారు. అనిల్ రావిపూడి తన నుంచి ప్రేక్షకులు ఏం ఆశిస్తారో అదే ఇచ్చాడు. హీరోల శైలికి తగ్గట్లు ఎపిసోడ్లను క్రియేట్ చేయడంలో తన ప్రత్యేకతను మరోసారి ఇందులో చూడొచ్చు. 'వాల్తేరు వీరయ్య'లో బాబీ వింటేజ్ చిరు త్ఘాలూకు టీజర్ అందిస్తే.. ఇందులో ట్రైలర్ చూపించాడు అనిల్. ఆయన కామెడీ టైమింగ్ ను అతను భలేగా వాడుకున్నాడు. ఐతే ఇది బాగున్నప్పటికీ.. చిరు స్థాయికి తగ్గ కథ అయితే అతను రాయలేదు. అతను నవ్వించాడు కానీ.. మరీ పేలిపోయే కామెడీ ఎపిసోడ్లు క్రియేట్ చేయలేకపోయాడు. కథ.. కామెడీ విషయంలో అతను మరింత కసరత్తు చేసి ఉంటే 'మన శంకర వరప్రసాద్ గారు' స్పెషల్ మూవీగా నిలిచేది.



# రాజాసాబ్ బాక్సాఫీస్.. అమెరికా లెక్క ఎంత?

సంక్రాంతి రేసులో నిలిచిన రెబల్ స్టార్ ప్రభాస్ 'ది రాజా సాబ్' రిలీజ్ కి ముందు మంచి హైప్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదలైనప్పటి నుండి మిశ్రమ స్పందన కనిపిస్తున్నప్పటికీ వసూళ్ల పరంగా మాత్రం పర్వాలేదు అనేలా వెళుతోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ చిత్రం నిలకడగా రాణిస్తోంది. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.ముఖ్యంగా నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద 'ది రాజా సాబ్' డీసెంట్ కలెక్షన్స్ అందుకుంటోంది. మేకర్స్ లేటెస్ట్ గా విడుదల చేసిన పోస్టర్ ప్రకారం ఈ సినిమా అక్కడ వ2.2 మిలియన్ డాలర్ల పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. పండుగ సీజన్ కావడంతో అక్కడ ఉన్న తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రభాస్ క్రేజ్ వల్లే ఈ స్థాయిలో వసూళ్లు వస్తున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో కూడా సినిమా కలెక్షన్లు నిలకడగా ఉన్నాయి. సాధారణంగా మిక్స్ డ్ రియాక్షన్ అందుకున్న సినిమాలు రెండో రోజు నుంచి డ్రాప్ అవుతుంటాయి కానీ రాజా సాబ్ విషయంలో అలా జరగడం లేదు. సంక్రాంతి సెలవులు కావడం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ల వైపు మొగ్గు చూపుతుండటంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు స్థిరంగా సాగుతున్నాయి.నార్త్ అమెరికాలో ఈ సినిమాకు సంబంధించిన అన్ని రకాల పాస్‌లను కూడా ఎనేబుల్ చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. దీనివల్ల రాబోయే రోజుల్లో అక్కడ వసూళ్లు ఇంకా నిలకడగా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే వ2.2 మిలియన్ డాలర్లు దాటేసిన ఈ చిత్రం లాంగ్ రన్‌లో మరిన్ని వసూళ్లు సాధిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఓవర్సీస్ పంపిణీదారులు కూడా ఈ కలెక్షన్ల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి 'ది రాజా సాబ్' తన బాక్సాఫీస్ ప్రయాణాన్ని చాలా బ్యాలెన్స్‌డ్‌గా కొనసాగిస్తోంది. మిశ్రమ స్పందన ఉన్నా సరే ప్రభాస్ స్టామినాతో కలెక్షన్స్ ఈ విధంగా వస్తున్నట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బ్రేక్ ఈవెన్ సాధించాలి అంటే ఇలానే మరికొన్ని రోజులు కొనసాగాలి. రాబోయే వీకెండ్‌లో వసూళ్లు ఇంకా పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమాలో డార్లింగ్ క్యారెక్టర్ కు కూడా మంచి మార్కులు పడుతున్నాయి. సంక్రాంతి హడావిడి తరువాత ఈ సినిమా ఫైనల్ లెక్క ఎలా ఉంటుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM